# బామ్మగారి కోరిక

"ఇలా ఎందరు ఆడపిల్లల జీవితాలు నాశనమవుతున్నాయో ! యిందుకు కారణం ఎవరో ! ప్రతీవారు ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించాలి, ఇందుకు బాధ్యత అంతా పెద్దలదేనని మనం అనుకోకూడదు. మన యువతరం ముందుకురావాలి. వివాహమంటె స్త్రీ పురుషులు పూర్తిగా జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటారని ఏర్పరిచే పవిత్ర బంధం యిందుకు హృదయాలు కలిస్తేచాలదా ! కట్నాలు ఎందుకు ప్రతీ యువకుడు నేను కట్నం తీసుకోనని, ప్రతీ యువతి నేను కట్నం తీసుకునే యువకుని, వివాహం చేసు-కోనని నిశ్చయించుకుంటె, ఇందాక నేను చెప్పినట్టుగా యే అమ్మాయి బలి కావల్సిరాదు. ఇలా తన ఉపన్యాసన్ని కొన-సాగిస్తున్నాడు శ్రీనివాస్ అంతా ఆ అమ్మాయి అదృష్టమే. లేకపోతె అనుకున్న వేళకు డబ్బు అందక పోవటం ఎంత చెప్పిన నమ్మకుండా పుస్తి కట్టకుండా వెళ్ళిపోవటం. ఏదో అమ్మాయి అంటూంటే దురదృష్ట మంటే నేను ఒప్పుకోనేఅని ఒకరు.అసలుకట్నాలు తీసుకోవటమే నేరంకదా,కొంత కట్నం చాలలేదని ఆ అమ్మాయికి అంత అన్యాయం చేస్తారని అని ఇంకొకరు అయినా శ్రీనివాస్‌గారు చెప్పినట్లు మనమంతా మంచి నియమం తీసికుందాం కొంతకాలానికి ఈదురాచారాన్ని పూర్తిగా నిర్మూలించ వచ్చని యింకొకరు యిలా గుసగుస-లాడుకుంటున్న ఆడిపిల్ల లందరూ మిగిలిన వారంతా చప్ప-ట్లు కొట్టడంతో ఏదో అమూల్యమైన విషయాన్ని వినలేక పోయినట్టుగా బాధపడి మళ్లీ ఆశక్తిగా వినసాగారు. యిప్పుడే విషయంతో ప్రభుత్వంకూడా యెక్కువశ్రద్ధ వహిస్తున్నది.

మనమంతా సహకరించి ఈ దురాచారాన్ని పూర్తిగా రూపు మాపాలి. యిందుకు పెద్దల నెదిరించవలసిన పనిలేదు. వాళ్లని నచ్చజెప్పి ఒప్పించి మన ఆశయాలు నెరవేర్చు కోవచ్చు. అంటూ శ్రీనివాస్ తన ఉపన్యాసాన్ని ముగించేసరికి కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. శైలజవైపు సగర్వంగా చూసాడు శ్రీనివాస్. అదృష్టవంతురాలివే మీ అన్నయ్య మంచి వక్త సుమా, అంది శైలజని ఉద్దేశించి నీరజ. మాటలు చెప్పే వాళ్లేలే, చాలమంది ఉంటారు. అతను చెప్పినట్టు ఆచరించనీ చూద్దాం అంది ఇది మామూలే అన్నట్టుగా వనజ. అన్నయ్య చెప్పినట్టుగా ఆచరిస్తాడా వీళ్ళు అనుకుంటునట్లు మాటలేనా అనుకుంది శైలజ. మీటింగు పూర్తిఅయిన తర్వాత కాలేజీ విద్యార్థులంతా జట్లు, జట్లుగా వచ్చేశారు బయటకు. యెంతబాగా మాట్లాడాననుకున్నావ్ అందరూ చప్పట్లే బామ్మా నువ్వే రమ్మంటే రాలేదు, కాని ఈసారి మాట్లాడితే వస్తారా ! శ్రీనూ, యింతకు శైలూ ఏదీ అంది బామ్మ స్నేహితుగాళ్లతో కలసి వస్తుంది అన్నాడు శ్రీనివాస్

ఆరాత్రి నిద్రపోయేదాకా కబురుచెప్పి అన్నయ్య గదిలోనికి వచ్చింది శైలజ. ఏమిటి చెల్లాయ్ అన్నాడు శ్రీనివాస్. అన్నయ్యా ! నిన్ను ఒకమాట అడగనా అంది మెల్లగా శైలజ నా దగ్గర భయమెందుకే నీయిష్టం వచ్చిన మాటే అడుగు. అన్న అన్నయ్య మాటకు నువ్వు వుపన్యాశించినవిధంగా ఆచరిస్తావా అంది, నేను ఆచరించే విధంగానే ఉపన్యాశించెను చెల్లాయి. నా ఆచరణ ఉపన్యాశాలు యెప్పటికీ వేరుకాలేవు. అన్నయ్య మాటలకు శైలజ మనస్సు తెలిక పడింది. మన వూరినుంచి ఉత్తరం వచ్చిందిరా ఇళ్ల మర-

మొక్కులకని ఓ పదిరోజులు వెళ్ళాలి. మీరుండగలరా అంది శైలజకు జడవేస్తూ బామ్మ. వెళ్ళక తప్పదా బామ్మా అంది రెండు రోజులైనా బామ్మని విడచి ఉండని శైలజ. వెళ్ళాలమ్మా లేకపోతె వాళ్ళు బాధపడ్తారు అంది నచ్చ చెబుతున్నట్టుగా బామ్మ జాగ్రత్తగా వెళి వస్తాను అని మరీ మరీ చెబుతున్న బామ్మను వదలలేక, వదలలేక బామ్మతో త్వరగా వచ్చేయ మని పదే, పదే చెబుతూన్న పిల్లలనూ చూచి వీళ్ళు మీకు ఏమౌతారండి అంది ఓ ఆవిడ. మనమలమ్మా చిన్నప్పుడే తల్లి తండ్రులను పోగొట్టుకున్న దురదృష్టవంతులు ఆ భగవంతుని దయవల్ల ఎలాగో పెంచి పెద్దవాళ్లనిచెశాను. కాలేజీ చదువులకని ఈ వట్నవాసం వచ్చాము పనిమీద మా గ్రామం వెడుతున్నాను. పదిరోజులు ఎలా ఉంటారో ఏమో కళ్ళ నీళ్ళు నింపుకుంటూ అంది బామ్మ. మీ పేరు తెలియదుకాని పిన్నిగారు మా బామ్మకు ఎవరితోనైనా మాట్లాడకపోతె తోచదు. మీరు మా ఊరిదాక వెళుతున్నారు కదా కాస్తా మా బామ్మకు తోడుగా ఉండండి అంది శైలజ. పేరెందుకు లేమ్మా పిన్నిగారు అనేఅనమ్మా నువ్వలా నవ్వుతూ మాట్లాడుతూఉంటె అచ్చం మా అమ్మలులా వున్నావు. అది పెళ్లి ఎప్పటికి నవ్వగలుగతుందో వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగు కుంటూ అన్నారు కాంతమ్మగారు ఇంతలో రైలు కదలడంతో త్వరగా వచ్చేయమని మరీ మరీ చెప్పి వెళిపోయారు శైలజ. శ్రీనివాస్ మీ అమ్మాయిని గురించి యేదో బాధపడుతు-న్నట్టుగావున్నావు ఏమైందమ్మా అన్నారు బామ్మగారూ. మాటల మధ్యలో ఏం చెప్పను దుర్గమ్మగారూ దాని జీవితం నవ్వులపాలైంది. కట్నానికి ఏముంది తర్వాత యివ్వవచ్చు అంటూ పుస్తికట్టి దురదృష్ట వశాత్తు ఇవ్వవలసిల డబ్బు

ఇవ్వలేక పోవటంతో పదివేలూ ఇస్తేకాని తీసుకువెళ్లమని దాని అత్తగారు ఖచ్చితంగా చెప్పేశారు. ఆనాటినుంచి దాని ముఖానికి చిరునవ్వే కరువైంది. యింకా దాన్ని అత్తవారి యింటికి పంపలేవేమో అన్న మనోవ్యథతోనే వాళ్ళ నాన్న గారు మరణించారు మా అబ్బాయి వాడికి వచ్చిన జీతంలో కొంత జాగ్రత్తచేసి ఎలాఅయినా చెల్లెలిని అత్తవారింటికి పంపాలనే ప్రయత్నిస్తున్నాడు. యింతకీ దాని అదృష్టం ఎలావుందో. పదివేలంటే మాటలా కన్నీటిని ఆపుకోలేక పోయారు కాంతమ్మగారు. కష్టాలు కలకాలము వుండవులేమ్మా మీ అమ్మాయి అత్తవారింటికి వెళ్లేరోజు తప్పకుండా వస్తుంది. అని దుర్గమ్మగారు అన్నారేకానీ, కాంతమ్మగారి అమ్మాయి జీవితం యిలా అయిపోవటానికి కారణం కట్నమే కదా ఈ వరకట్నాల ప్రసక్తి లేకుండా పెళ్లిళ్లు జరిగితే ఎంత బాగుండును అనుకున్నారు. వెళ్ళిన పదిరోజుల్లోనే త్వరగా వచ్చేయమని శైలజ, శ్రీనివాసు నాలుగు ఉత్తరాలు వ్రాసారు. ఇల్లు మరమ్మత్తులు పూర్తి అయినతర్వాత పాలేరు వెంకన్నతో దుర్గమ్మగారు అన్నారు వెంకన్న రుక్మిణమ్మ గారింటికి ఒకసారి వెళ్లాలిరా దానికి, నేను ఊళ్లోకి వచ్చి నట్లు తెలియదేమో తెలిస్తే ఒసారైనా నాదగ్గరకు రాకుండా ఉండదు" "ఏముటోనమ్మ ఆ అమ్మగారు మునపటిలా సరదాగా ఉండటంలేదు ఎప్పుడూ ఏదో దిగలుగా కనిపిస్తారు" అన్నాడు వెంకన్న.

"రుక్మిణి ! రుక్మిణి !" తలుపులు తట్టేరు దుర్గమ్మగారు తలుపుతీసి "అమ్మ ఇంట్లోలేదు ఇప్పుడే వస్తుంది. కూర్చోండి" అంటూ ఓ చాప వేసింది సీత.

"ఇప్పుడు నువ్వెక్కడ ఉంటున్నావమ్మా" బామ్మగారు అడిగేరు. సీత సమాధానం చెప్పకపోవడంతో ఆవిడే అన్నారు. "మీ ఆయన ఏమిచేస్తున్నాడు" అని "నాకు_ నాకు_" చెప్పబోయి చెప్పలేకపోయింది సీత చెరువు నుంచి వచ్చిన రుక్మిణి దుర్గమ్మగారిని చూసి చెప్పలేని ఆనందంతో "నేనే వద్దామను కుంటున్నాను. అత్తయ్యా! ఏమిటో రోజులు ఏదోలాగ గడిచిపోతున్నాయి' అంది.

"అమ్మా, సీతా! అత్తయ్యగారికి నిమ్మకాయనీళ్లు కలిపి తీసుకురా! అమ్మా! "అన్నమాటకు అమ్మచేతుల్లోంచి మంచినీళ్ళ బిందెఅందుకొని వంటింట్లోకి వెళ్ళిపోయింది, సీత. దుర్గమ్మగారి ప్రక్కన కూర్చుంటూ, శైలూ శీనూ బాగున్నారా? వాతావరణం ఎలాఉంది "...." రుక్మిణి ఏవేవో అడుగుతుంది. అన్నిటికి ఎలాగో జబాబులుచెప్పి "సీత అత్తవారు ఏ ఊరు" అని బామ్మగారు అంటూ ఉండగానే దానికి ఇంకా పెళ్ళి కాలేదత్తయ్యా, పెద్దపిల్లల పెళ్ళిల్లకే ఉన్నపొలం అమ్మేశాం. ఇంక దానిపెళ్ళి ఎలాచెస్తాం అందరూ కట్నాలు తీసుకోకూడదని అనేవాళ్ళేకాని అలా వివాహం చేసుకునేవారు అరుదు. ఒకవేళ అబ్బాయిలు "మేం వివాహం కట్నం తీసుకోకుండా చేసుకుంటాం" అన్నా "అంత చదువు ఎందుకు చెప్పించాం చెల్లి పెళ్ళి ఎలా చేస్తాం" అంటారు, పెద్దవాళ్ళు. అంది రుక్మిణి ఇంతలో నిమ్మకాయ నిళ్ళగ్లాసుతో వచ్చింది, సీత.

"ఇలారావే అమ్మడూ! నాదగ్గరగా కూర్చో" అన్నారు బామ్మగారు. సీతను తన దగ్గరగా కూర్చో

బెట్టుకొని తలనిమురుతూ "నీ పాటవిని ఎన్నాళ్ళయిందమ్మా ! ఒక్క రెండు కీర్తనలుపాడు" అన్నారు. వీణ చేతిలోకి తీసుకొని బామ్మగారికి ఇష్టమైన రెండు త్యాగరాజ కీర్తనలు పాడింది సీత.

"వస్తానమ్మా ! రేపే మా ఊరు వెళ్ళాలి" అంటూ వెళ్ళిపోయారు దుర్గమ్మగారు. రైల్లో కూర్చున్నారే గాని బామ్మగారి మనసు మనసులో లేదు. సీతకు పెళ్ళికాక పోవడానికి కారణం ఏమిటి ? బంగారు బొమ్మలాగుంటుంది. చక్కగా పాడుతుంది. చదువుకుంది. అయినా డబ్బే ప్రధానమని సీతను పెళ్ళి చేసుకోవడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఇందుకు రుక్మిణి చెప్పినట్టు పెద్దలే కారణం" ఇలా ఆలోచించి ఓ నిశ్చయానికి వచ్చేరు దుర్గమ్మగారు.

"బామ్మ వచ్చేసింది ! బామ్మ వచ్చేసింది ! "అన్న ఆనందంతో ఆరోజు శైలూ, శీనూ కాలేజీకి శెలవు పెట్టెరు. "వెంకన్న మీకు మరి మరీ ఇమ్మనమని చెప్పేడరా!" అంటూ తను తెచ్చిన మామిడిపళ్ళు కోసిపెడుతోంది. బామ్మ అంత ఆప్యాయంగా తినిపిస్తూ కబుర్లు చెప్తూఉంటే ఆనంద తరంగాల్లో తేలిపోతున్నారు, శైలజా శ్రీనివాసులు.

"శైలూ! శీనూ ! నాదోకోరిక రా! మరి ఈ బామ్మగారి కోరిక తీరుస్తారా" అంది.

"నీ కోరిక తీర్చక పోవడం ఏమిటి ? బామ్మా ! తప్పక తీరుస్తాం" ఎంతో ఆప్యాయంగా సమాధానం ఇచ్చారు ఒకేసారి ఇద్దరూ.

"ఏమర్రా ! మీరిద్దరూ వరకట్నాల ప్రశక్తే లేకుండ పెళ్ళిళ్లు చేసుకోవాలి" అని బామ్మగారు అంటూ ఉండగానే "నీకూ మేం ఈ విషయమే చెప్పాలను కుంటు న్నాం, బామ్మా ! "అన్నారు ఇద్దరూ ఏక కంఠంతో. "నీలా పెద్దలందరూ అనుకుంటే మా యువకులంతా ఒకటై వరకట్న పిశాచాన్ని హతమారుస్తాం" అన్నాడు గంభీరంగా శ్రీనివాస్.

"ఇక్కడే ఉపన్యాసం మొదలు పెట్టేవేమిట్రోయ్ ! అన్నయ్యా ! మా యువతులేనేంటి ముందుకురానిది. పెద్దలందరూ మన బామ్మలా అనుకుంటే అసలు ఈ వరకట్నాల గొడవే ఉండదు అంది శైలజ. మనుమల మాటకు మురిసి పోయింది, బామ్మ. దేవతలాంటి బామ్మకు మనస్సులోనే సమస్కరించుకున్నారు, శైలజా శ్రీనివాస్.

ప్రసారం : ఆకాశవాణి, విశాఖపట్నం.
తే 30-7-1976 దీ రాత్రి 8 గం.లకు
"యువవాణి" కార్యక్రమంలో

స మా ప్తం